19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం 18 డిసెంబరు 2025 పేజీలు 8

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో సానుకూలత

**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అమలు, పిపిపి ద్వారా మెడికల్ సేవలు**

**జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు**

**పాల్గొన్న ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు పి.రాజాబాబు, డాక్టర్ వి.వినోద్‌కుమార్**








**సూర్యప్రతినిధి, ఒంగోలు, బాపట్ల**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా మారాలని, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెరగాలంటే అధికారుల కృషి కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కలెక్టర్, పి.రాజాబాబు, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అమలు చేసి, ప్రజలకు సమర్థవంతమైన పౌరసేవలు అందించాలని సూచించారు. కలెక్టర్లు, అధికారులు నిత్య విద్యార్థుల్లా ఉండి, సమస్యలను అర్థవంతంగాపరిష్కరించాలన్నారు.వ ఝఖ్యమంత్రి ఫిర్యాదులపై త్వరిత పరిష్కారాలు, పారదర్శకత, డేటా డ్రివన్ గవర్నెన్స్‌లిలి ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వారసత్వ సమస్యలు, నీటి సమస్యలు, భూ వివాదాలు, విద్యుత్ బిల్లుల పెరుగుదల వంటి సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు.అమరావతి, విశాఖ వంటి జిల్లాలలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) ద్వారా మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నట్లు వివరించారు. వీటిలో 70 శాతం వరకు సేవలు ఎన్టీఆర్ వైద్య సేవల కింద ప్రజలకు అందుతాయని, ప్రాజెక్టులు ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని స్పష్టత ఇచ్చారు. సుపర్ సిక్స్ పథకాలు, గృహ నిర్మాణాలు, వైద్య, విద్యా రంగాల్లో భారీ పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాల కల్పన ద్వారా ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. విశాఖలో భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, ఎస్ఐపిబి ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటూ, వేగంగా అనుమతులు, భూ కేటాయింపులు ఇవ్వాలని, అన్ని రంగాల్లో గవర్నెన్స్ మరింత సమర్థవంతం కావాలని ఆహ్వానించారు.తీర్మానంగా, ఈ సమావేశం లిలిప్రజల సమస్యలు పరిష్కారం, ప్రభుత్వ సేవల్లో వేగవంతమైన పరిపాలన, పిపిపి ద్వారా మెడికల్ కళాశాలల నిర్మాణం, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనలపై కేంద్రంగా జరిగింది.



# పాలనా పునర్ వ్యవస్థీకరణకు బీజం

**2026 ఎన్నికల నాటికి మరో ఎనిమిది కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు**

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలో గ్రామీణ పాలనకు సంబంధించి కీలక మార్పులు రానున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. రానున్న 2026 పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలంలో మరో ఏడు కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం విభజన ప్రతిపాదనలు సిద్ధమైందన్న సమాచారం స్థానికంగా ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. గతంలో ఈ మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీలు మాత్రమే ఉండేవి. అయితే 2020లో నాలుగు ఎస్టీ పంచాయతీలు కలవడంతో సంఖ్య 19కి చేరింది. గ్రామాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల, ప్రజాప్రతినిధ్య అవసరాలను పరిగణనలోకి తీసుకుని తాజాగా మరోసారి పంచాయతీల పునర్విభజనకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**ప్రతిపాదిత పంచాయతీలు ఇవే**

విభజన ప్రపోజల్ ప్రకారం మర్రివేముల పంచాయితీ నుంచి గాజులపాలెం, ఎం.ఎర్రబాలెం కలిపి కొత్త పంచాయితీ, ముటుకుల పంచాయితీ నుంచి తెల్లగట్ల ప్రత్యేక పంచాయితీ, శింగుపల్లి, బీరినేనిపల్లి కలిపి పంచాయితీ, శతకోడు పంచాయితీ నుంచి అక్కపాలెం, అక్కపాలెం తండా కలిపి పంచాయితీ, చాపలమడుగు పంచాయితీ నుంచి చెన్నంపల్లి ప్రత్యేక పంచాయితీ, ఐటివరం పంచాయితీ నుంచి రెంటపల్లి పంచాయితీ, సిద్దెనపాలెం, నిలువరాళ్ల కాలనీ, చౌపాచర్ల కలిపి పంచాయితీ, రాచకొండ పంచాయితీ నుంచి ఆర్ ఉమ్మడివరం ప్రత్యేక పంచాయితీ, ఈ విధంగా మొత్తం ఎనిమిది కొత్త పంచాయతీలకు సంబంధించిన మిగతా 6లో

# ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

**ప్రజల సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలు అందించాలి**

**అమరావతిలో కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన జిల్లా అధికారులు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి పెంచే విధంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచే విధంగా కలెక్టర్లు కృషి చేయాలని మిగతా 6లో

# క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా క్రీడాకారులకు ప్రోత్సాహం

**ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్**

**సౌకర్యం మీడియాతో క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ రవినాయుడు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ ఏ.రవి నాయుడు అన్నారు. క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సారిగా ఒంగోలులోని పి.ఆనంద్ ఇండోర్ స్టేడియాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం క్రీడా పాలసీని తీసుకువచ్చి రాష్ట్రంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులకు మిగతా 6లో




ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ కె.సి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ధాన్యం కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని ఈతేరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీలు చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ ఆరబోసిన ఒడ్లను పరిశీలించినా ఆయన నేరుగా రైతులను ధాన్యం గురించి వారేమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడుతూ రైతులకు నేరుగా డబ్బులు పడుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సమస్యలు ఏమైనా ఉంటే తమ వద్దకు తీసుకురా వాలని తెలిపారు. అక్కడినుండి నేరుగా గ్రామ సచివాలయాన్ని తనకి నిర్వహించారు అక్కడున్న సిబ్బందిని రికార్డులను పరిశీలించారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు వారి వివరాలు అడిగి తెలుసుకుని గ్రామానికి విఆర్ఓ ఆర్ ఐ చాలా ముఖ్యమని ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారితో జాగ్రత్తగా మసులుకోవాలని హెచ్చరించారు. నిరుపయోగంగా ఉన్న అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించి త్వరగా కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి ఉపయోగం లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.



## ఆక్వా పార్కు పనులు పరిశీలించిన శివప్రసాద్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆక్వా పార్క్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం మండలంలోని దిండి పంచాయితీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ భూ మి లెవెలింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పార్క్ నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి పనులు సత్వరం త్వరగతిన పూర్తి చేయలని ఆదేశించారు. కార్యక్రమంలో కృష్ణా, పశ్చిమ, డెల్టా, నీటి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్లు పంతాని మురళీధర్ రావు, సంబంధిత అధికారులు, మరియు నాయకులు రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, తదితరులు ఉన్నారు.



## మార్కాపురం జిల్లా ఏర్పాటు అభినందనీయం

పొదిలి, మేజర్‌న్యూస్ : వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురం ను జిల్లాగా ప్రకటించడం పట్ల మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీలోని గోగినేనిపాలెంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలోని అన్ని గ్రామ సచి వాలయాల సిబ్బందికి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సమర్థవంతంగా అమలు చేయడానికి సచివాలయ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. సర్వే నిర్వహణ విధానం, సమాచార నమోదు, ప్రజ లతో సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు వివరించారు. మండల జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అధికారి జే. మరియమ్మతో పా టు మండ లం లోని పంచాయతి కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మీర్జా షంషేర్ అలీబేగ్‌కు వైసిపి నేతలు అభినందనలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసిపి స్టేట్ సెక్రెటరీగా నియమితులైన డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్‌ను బుధవారం తన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి అభినం దనలు తెలిపిన వైసిపి నాయ కులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు ఊటుకూరి సురేష్, పానుగంటి మురళి, జక్కా సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ కొత్త క్రిష్ణ ఉన్నారు.

## జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు



చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు–2025 ను పురస్కరించుకుని బుధవారం చీరాల పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్ర మాన్ని నిర్వహించారు. డిసెంబర్ 14 నుంచి 20, 2025 వరకు జరుగుతున్న ఈ వారోత్సవాల సందర్భంగా,ఇంధనం పొదు పు చేద్దాం – భవితరాలకు వెలుగు నిద్దాం" అనే నినాదంతో పట్టణంలో అవగాహన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా.కె.జె. థామస్, ఈఈ మాట్లాడు తూగృహాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి. హరి ప్రసాదరావు, డీఈఈ – చీరాల, పి. శ్రీనివా సరావు, డీఈఈ – వేటపాలెంబీ జె. శ్రీనివా సులు, డీఈఈ – పర్చూరు, ఏఏఓ, ఏఈలు, లైన్‌మన్‌లు, అకౌంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిబి రహిత దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం



నగరం, మేజర్‌న్యూస్: భారతదేశాన్ని టిబి రహిత దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయంగా చర్యలు చేపట్టిందని, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లంతా టిబిపట్ల అవగాహన కలిగి, ప్రజలను చైతన్య పర్చాలని జిల్లా పబ్లిక్ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ డి. కార్తీక్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జిల్లా టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి. సోమలా నాయక్ ఆదేశాల మేరకు మేరా మై భారత్ వాల ంటీర్లు, నిక్షయ మిత్ర ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లకు టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన ంతరం గోడపత్రికలు ఆవిష్కరించి, కళాశాల నుంచి మెయిన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, సీనియర్ టిబి సూపర్‌వైజర్ జి. వెంకటేశ్వరరావు, ఎస్‌టిఎల్ఎస్‌టి గాలిబ్, ఏఏఎంసిహెచ్ఓ కె. రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు





కందుకూరు, మేజర్‌న్యూస్: ఎస్వీ యూనివర్సిటీ జాతీయ సదస్సుకు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధన పత్రానికి ఆమోదం కందుకూరు కృత్రిమ మేధస్సు రంగంలో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహి ం చనున్న జాతీయ సదస్సు– గణితశాస్త్రం, ఇంజనీరింగ్ అనువర్తనాలకు ఈ కళాశాల విద్యార్థులు సమర్పించిన పరిశోధన పత్రం ఆమోదం పొందింది. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కృత్రిమ మేధస్సు విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థినులు దీక్షిత గోంట్లా మరియు ఆకాంక్ష లక్ష్మి కలిసి రూపొందించిన "మార్కోవ్ నిర్ణయ ప్రక్రియలో రీన్ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ కోసం యాక్టర్–క్రిటిక్ అల్గోరిథమ్‌పై సమగ్ర అధ్యయనం" అనే పరిశోధన పత్రం నిపుణుల సమీక్ష అనంతరం జాతీయ సదస్సుకు ఎంపికైంది. ఈ పరిశోధనకు కళాశాల పరి శోధన మరియు అభివృద్ధి విభాగ డీన్ డాక్టర్ ఎం. లక్ష్మణరావు మార్గనిర్దేశం అందించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా పరి శోధన, ఆవిష్కరణల వైపు దారితీసే వాతా వరణం ఉంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చద లవాడ రవి కుమార్ మాట్లాడుతూ 'విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు సరైన మార్గనిర్దేశం, వేదిక కల్పించడం మా లక్ష్యం. ఈ విజయం అధ్యాపక వర్గం మరియు విద్యార్థుల సమిష్టి కృషికి నిదర్శనం. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం, విద్యార్థులు పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన డాక్టర్ ఎం.లక్ష్మణరావుకి, అలాగే పరిశోధన పత్రం ఆమోదం పొందిన దీక్షిత గోంట్లా, ఆకాంక్ష లక్ష్మిలను హృదయ పూర్వకంగా అభినందించారు.



## పొగాకు గోడౌన్‌ను పరిశీలించిన నెల్లిమర్ల

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రంలోని పొగాకు గోడౌన్‌ను మార్క్‌ఫెడ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ అండ్ నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడౌన్‌లోని మౌలిక వసతులు, పొగాకు నిల్వల పరిస్థితిని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు గారు, జిల్లా మేనేజర్ కరుణ శ్రీ,అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ఉపాధి హామీ పథకం తనిఖీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎ.వి..విజ యలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, బాపట్ల వారి ఆధ్వర్యములో 2024–25 ఆర్థిక సంవత్సర మునకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించడ ము జరిగినది. కార్యక్రమంలో ఏపీడీ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఏపీవో, జెక్యూసి, ఎస్ ఆర్ పి, డి ఆర్ పి లు, మరియు ఎంజిఎన్ఆర్ఈ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి: ఎస్సై

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు బాపట్ల డిఎస్పి మరియు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ ఆదేశాల ప్రకారం NH 216 రహదారిపై బైక్ నడిపేటువంటి ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని మరియు హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలియపరచి, వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించుచూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించుచున్న చందోలు ఎస్సై మణి వెంకట శివకుమార్ పోలీసు సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికల వసతిగృహం తనిఖీ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని శివనగర్ కాలనీలో ఉన్న బీసీ ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న బాలికలతో ఆయన ఆప్యాయంగా మాట్లాడి, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చలికాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లలకు హితవు పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వసతి గృహ భవనం చాలా పురాతనమై శిథిలావస్థలో ఉందని బాలికలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవనం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో తరచూ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పురాతన వసతి గృహ భవనాన్ని తొలగించి వెంటనే నూతన భవనం నిర్మించాలని అధికారులను కోరారు.

## ఆల్ ఇన్ వన్ పంపిణీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూచేపల్లి వెంకాయమ్మ జిల్లా చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా శాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ బాలకోటయ్య, వెలుగు వారి పాలెం సర్పంచ్ ముచుమారి బ్రహ్మారెడ్డి కోటేశ్వరమ్మ, హెచ్ఎం పి.సుబ్బారావు, నాయకులు పి.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నిరసన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బి.మాచవరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో తీసుకొచ్చిన కొత్తచట్టం జీవో 197ను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త చట్టం జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అన్నవరపు శేషారావు, సుబ్బారావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, పి.కోటేసు తదితరులు పాల్గొన్నారు.




# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామ సచివాలయాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో స్థానికొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించి మూమెంట్ రిజిస్టర్ లో నలుగురు సచివాలయ సిబ్బంది ఎటువంటి సమాచారం నింపకుండానే విధుల్లో లేని కారణంగా సంజాయిషీ ఇవ్వాల్సిందిగా మెమోలు జారీ చేయడం జరిగింది. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న సర్వేల గురించి సిబ్బందితో సమీక్షించి, ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ సమస్యలు ఏవైనా ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకువస్తూ, బాధ్యతగా పనిచేయాలని తెలియజేశారు. అలాగే రికార్డుల నిర్వహణ విషయంలో సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జలసురక్ష కార్యక్రమం విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి, గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ట్యాంకులను శుభ్రపరిచి, క్లోరినేషన్ చేసి శుద్ధ జలాన్ని ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ పిడిఓ జానకి రాములు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి కల్పనలో నిర్లక్ష్యం వీడాలి

### ఆనంద నిలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన లక్ష్మానాయక్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహం ఆనంద నిలయాన్ని బుధవారం ఉదయం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థి నిలకు కల్పిస్తున్న వసతులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వంట గదిని, తాగునీటి వసతులను, మరుగుదొడ్లను, స్టోర్ గదిని పరిశీలించారు. వసతిగృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా ...? లేదా...? ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా...? లేదా...? వారి ఆరోగ్య పరిస్థితులు, కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థులతో కలసి అల్పాహారం చేయడం జరిగింది. విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం పెట్టారు. విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించరా దని వసతి గృహం సిబ్బందికి సూచించారు. వసతులు, భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతి గృహం లో మొత్తం 102 మంది విద్యార్థులు ఉన్నారు. వసతి గృహ సంక్షేమాధికారి డి. దుర్గా లక్ష్మి, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

# ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు: డిఈఓ



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివితే విద్య భవిష్య త్తుకు బంగారు బాటని ప్రతి విద్యార్థి ఉన్నత మైన శిఖరాలు చేరడానికి కష్టమను కోకుండా ఇష్టపడి చదివి విజేతలుగా నిలవాలని ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిని సి.వి.రేణుక అన్నారు. బుధవారం స్థానిక విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో మాస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తున్న మాస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులను అభినందించారు. సంస్థ అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ విద్య,, సమా జం మీద అంబేద్కర్ ఆలోచన విధా నం అంశంపై జరిగిన పోటీలలో మొదటి బహుమతి మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని ఎం.మేఘన రెండవ బహుమతి అపెక్స్ స్కూల్ విద్యార్థిని పి.భారతి మూడవ బహుమతి శ్రీ చైతన్య విద్యార్థిని టి.బాల భవ్యశ్రీలు గెలుచుకున్నారని తెలిపారు. మరో 10 మందికి కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు జోషప్ ఐ.రవికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## గేదెను ఢీకొని వ్యక్తికి గాయాలు

కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టువారి పాలెం గ్రామానికి చెందిన బక్కమంతుల రవీంద్ర అనే వ్యక్తి బుధవారం సాయంత్ర ద్విచక్ర వాహనంపై టంగుటూరు వైపు నుండి కట్టువారిపాలెం వెళుతుండగా పెరిదేపి గ్రామంలోని రామయ్యకుంట సమీపంలో ఎదురుగా వస్తున్న గేదెను ఢీకొట్టడంతో రవీంద్ర తలకు వెనుక భాగంలో తీవ్రగాయాలు కావడంతో వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఒంగోలుకు తరలించారు.



## చంద్రమౌళిని పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరుకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్‌తో బోదపాటి చంద్రమౌళిని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. గుంటూరులో బుధవారం వారి ఇంటికి వెళ్లి ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకుని తిరిగి వచ్చిన చంద్రమౌళి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ తరువాత ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకుని మనోధైర్యాన్ని నింపారు.

## జిల్లా అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డికి సానికొమ్ము బ్రహ్మారెడ్డి

హనుమంతుని పాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ రథ సారథిగా నియమితు లైన అభివృద్ధి ప్రదాత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, కనిగిరి శాసన సభ్యులు డా.ఉగ్ర నర సింహారెడ్డికి దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


## దస్తావేజ్ పోయినది

నా క్లయింటు నున్న కపిల్ కుమార్ మరియు కమల్ హాసన్ (తండ్రి) మాలకొండయ్య బలిజపాలెం (గ్రామం), పామూరు (మం), గ్రామ కాపురస్తుడు ఇచ్చిన సమాచారము మేరకు ఈ దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తి వారి స్వాధీన హక్కు భుక్తములో గల ఆస్తి పామూరు (మం), పామూరు గ్రామము సర్వే నెం. 364/4 వారికి హక్కుకలిగిన 196.6చ.గజాలు 164.6 చ.మీ. గల దస్తావేజ్ నెం. 1670/1995 తేది : 12-07-1995 (ఎస్.ఆర్.ఓ. కనిగిరి) డాక్యుమెంట్ పోయినది సదరు దస్తావేజ్ సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజ్ సదరు దస్తావేజ్ ఉపయోగించి లావాదేవీలు జరిపినచో నా క్లయింట ను బైండోవర్ చేయజాలవు. ఎవరికైనా దొరికిన యెడల అందజేయగలరు. ఈ రోజు నుండి 10 రోజులు తరువాత వచ్చిన ఎటువంటి అభ్యంతరాలు చెల్లనేరవు.
**షెడ్యూల్** : ప్రకాశం జిల్లా పామూరు (మం), పామూరు గ్రామము ఎస్.ఆర్.ఓ. కనిగిరి, నెల్లూరు రోడ్డు నందు సర్వే నెం. 364/4, హక్కు కలిగిన 196.9 చ.గ. లేక 164.6 చ.మీ. నివేశన స్థలమునకు హద్దులు తూర్పు: యీ రోజున మేము మండలపు రమణయ్య గారికి విక్రయించిన యీ సర్వే నెంబర్ స్థలం. దక్షిణం : దారి. పడమర : యీ రోజున యారవ వెంగయ్య విక్రయించిన యీ సర్వే నెంబర్ స్థలము. ఉత్తరం : పాబోలు వెంకటేశ్వర్లు గారి భూమి.

యం. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్
M.Com, L.L.B.
కనిగిరి - 523230, ప్రకాశం జిల్లా. సెల్ : 9440838009

## ONGOLE MUNICIPAL CORPORATION

E-Procurement Tender Notice No. - 1513 to 1516/2025-26, Dt. 26-17-2025

| | | 1513 to 1514/2025-26 | 1515 to 1516 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 5 | 2 |
| 2. | Total value of works | Rs. 20.00 Lakhs | Rs. 13.15 Lakhs |
| 3. | Download Start Time | 18.12.2025 @ 5.00 PM | 18.12.2025 @ 5.00 PM |
| 4. | Download End Time | 22.12.2025 @ 5.00 PM | 26.12.2025 @ 5.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06600

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే కందుల







తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్లముడుపు రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతుకూ అండగా నిలుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తర్లుపాడు మండలం నాగేళ్లముడుపు గ్రామంలో వ్యవసాయ శాఖ ఏడీఏ బాలాజీ నాయక్, ఏఓ జ్యోష్ణ దేవి, అధ్యక్షతన నిర్వహించిన 'రైతన్న, మీకోసం' కార్యక్రమానికిఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగినసభలోఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్నపథకాలనువివరించారు. అన్న దాత సుఖీభవ పథకం ద్వారా ఏటా 20 వేలరూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేస్తూ పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, రైతులకు భారీగా సబ్సిడీలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సాగును సులభతరం చేసేందుకు డ్రోన్ల ద్వారా పిచికారీ చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని, దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని చెప్పారు. ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీలు ఇచ్చి, రైతులను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అనంతరం గ్రామీణుల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా నాగేళ్లముడుపు పొలాల్లో సాగుచేస్తున్న కంది పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. పంట ఎదుగుదల, చీడపీడల నివారణపై రైతులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఎల్లప్పుడూ వ్యవసాయ అధికారులు అందుబాటులోఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేకె కిషోర్ కుమార్, ఉద్యానశాఖ అధికారి రమేష్, వెటర్నరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఈఓఆర్డీ రాఘవరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు

ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పీటీసి రావి బాషాపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య, నాగేళ్లముడువు నాయకులు ఐటిడిపి అధ్యక్షులు దొండపాటి శ్యామ్ ప్రతాప్, కందుల చిట్టిబాబు, సాంతయ్య, బుడ్డయ్య, టిడిపి నాయకులు తర్లుపాడు టిడిపి మండల నాయకులు నంద్యాల కాశయ్య, గుర్రపూశాల నరసింహ, మేకల వెంకట్, యాదవ్ షేక్ ఖాదర్ బాషా, బొంబాయివలి, వేసేపోగు జాన్, దాసు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ శక్తి సమైఖ్య కార్యలయంలో సెమి క్రిస్మస్

నిజాంపట్నం: మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు భోధనలు ఆచరణీయమని ప్రపంచంల్లో ఆత్యధిక శాతం ప్రజలు క్రిస్మస్ పండుగ ఎంతో భక్తి శర్థలతో జరుపుకుంటారని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రం నిజాంపట్నంలోని శ్రీ శక్తి సమైక్య కార్యాలయంలో ఏపిఎం మస్తాన్ రావు మరియు కార్యాలయ సిబ్బంది కలిసి ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ క్రిస్మస్ రాబోతుందనే సంకేతం యేసు జణనాన్ని ముందు గానే జరుపుకోవడమే కాకుండా క్రీస్తు జణనాన్ని చాటి చెప్పేందుకు సెమీ క్రిస్మస్ వేడుకలు దోహదపడ తాయన్నారు. డిపిఎం రవింద్ర, ఏపిఎం మస్తాన్ రావు, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ అనిల్, చెన్నయ్య, సీసీలు గాంధీ, శేషగిరిరావు, శేషవతారం, బాబురావు, అకౌంటెంట్ నాగలక్ష్మి, మండల వివో ఏలు పాల్గొన్నారు.



## శాప్ నెట్ చైర్మన్‌ను కలిసిన టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర శాసనసభ్యుడు దర్శి టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాప్‌చైర్మన్ రవినాయుడు దర్శి మండల టిడిపి నాయకులు బుధవారం ఒంగోలులో కలిశారు. చైర్మన్ రవినాయుడు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. రవి నాయుడుని దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, దినకర్, శ్రీనాథ్, గుర్రం బాలకృష్ణ, అంబటి వెంకటేశ్వర్ రెడ్డి, గోవింద్ రెడ్డి కలిశారు.

# మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఎమ్మెల్యే విశేష కృషి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పాటులో విశేష కృషి చేసి, అలాగే గిద్దలూరు నియోజకవర్గాన్ని మార్కాపురం డివిజన్‌లో ఉండే టట్లుగా అధిష్టానం వద్ద పట్టుబట్టి కృషిచేసిన గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డికి గిద్దలూరు,రాచర్ల, కొమరోలు మండలాలలో నూతనంగా ఏర్పాటు కాబడిన ఎస్‌టియు మండల శాఖ, కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా కలసి వారికి ధన్యవాదాలు తెలుపుతూ దుశ్శాలువా గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు నూతనంగా ఏర్పాటు చేయబడిన గిద్దలూరు, రాచర్ల, కొమరోలు ఎస్‌టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన ఆర్థిక కార్యదర్శులు సూరం భాస్కర్ రెడ్డి, గోళ్ల శ్రీను, పాశం రామ్ ప్రసాద్, జె.ఎమ్.శివ ప్రసాద్, ఎన్.ఆర్.చంద్రమోహన్, ముత్యాల మద్దిలేటి, ఎమ్.రంగస్వామి, బి.వేణు గోపాల్, టి. శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయుచూ, యూనియన్‌కు నా సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయి అని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సేవభావంతో పని చేసి యూనియన్ అభివృద్ధికి అందరూ పాటుపడాలని సూచించడం జరిగినది. అలాగే అతి కొద్ది సమయంలోనే ఎస్‌టియు మండల శాఖలు ఏర్పాటు చేసి, 500 పైగా సభ్యత్వాలు నమోదు చేసి మండలంలో బలమైన యూనియన్‌గా ఏర్పాటు చేయుటలో విశేషంగా కృషి చేసిన టి.కె.యస్ ప్రసాద్‌ని అభినందించడం జరిగినది. ఈ క్రమంలో నూతన మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన టి.కె.యస్ ప్రసాద్‌కి, రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎంపిక కాబడిన ఎం.బాలగురవయ్యకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌టియు కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు.

# గరుడాచలంనాయుడు సత్రాన్ని పరిశీలించి ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రాన్ని పరిశీలించి చేపట్టబోయే అభివృద్ధి కార్యమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ బాపట్ల పట్టణ దాత, వందల ఎకరాలను పేదల కోసం దానం చేసిన మహనీయుడు పేరం గరుడాచలం నాయుడు జ్ఞాపకార్థం తూర్పు సత్రం స్థలాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రకటించారు. బుధవారం తూర్పు సత్రం స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కమిటీతో పాటు, తూర్పు సత్రం నిర్వహణ కోసం మరొక 9 మందితో కూడిన ప్రత్యేక పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. స్థలంలో క్రమబద్ధమైన షాపుల నిర్మాణం చేపడతాం. ప్రజల కోసం అత్యాధునికమైన సింథటిక్ వాకింగ్ ట్రాక్, అందమైన పార్కు ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతం మొత్తాన్ని "పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం" పేరుతో పట్టణంలోనే ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాం."బాపట్ల పట్టణ అభివృద్ధికి భూములు దానం చేసిన గొప్ప వ్యక్తుల ఆశయాలను గౌరవిస్తూ, ఆయా ఆస్తులను పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడేలా చేయడం మా బాధ్యత" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.70 లక్షల వ్యయంతో కర్మకాండలు చేయడానికి పురాణ కాలక్షేప మండపం నిర్మిస్తున్నామని త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలియజేశారు. ఆక్రమణలకు తావు లేకుండా, పారదర్శకమైన కమిటీల ద్వారా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తూర్పు సత్రం చైర్మెన్ తులసీ కుమారి, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం మెంబెర్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: నీలం నాగేంద్రరావు

చీరాల, మేజర్‌న్యూస్: బుధవారం స్థానిక దళిత మహాసభ కార్యాలయంలో చీరాలలో జరిగిన సమావేశంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం సరైనదేనని, కానీ రాముడు పేరు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. శ్రామిక వర్గానికి నిజమైన ప్రతినిధి డా. బీఆర్ అంబేద్కర్ కావడంతో ఉపాధి హామీ పథకానికి ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, అధ్యక్షుడు మాల మహానాడు, కార్యదర్శి దారా అంజయ్య, కాకుమాను రవికుమార్, గొర్రెముచ్చు ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం



వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం గ్రామం రావూరి పేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గోదాదేవి అమ్మవారి ధనుర్మాస మహోత్స వాలు వైభవం గా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సలహా సంఘం సభ్యులు దోగి పర్తి వెంకటేశ్వర్లు దంప తులు జ్యోతి ప్రజ్వలన, కలశ స్థాపన, విశ్వక్సేన పూజ, మండపారాధన కార్యక్రమాలను నిర్వహిం చారు. అనం తరం దేవస్థానం దక్షిణ భాగంలో నిర్మించిన రేకుల షెడ్డును దాతలు శ్రీ వల్లంపట్ల మురళీ కృష్ణమూర్తి, నాగరత్నం దంపతులు ప్రారంభించారు. నెలరోజుల పాటు సరస్వతి అమ్మ వారి మూల మంత్ర హెూమం, గణపతి హెూమం, భగవద్గీత పారాయణాలు, అష్టోత్తర శత కలశా భిషేకం, లక్ష్మీ కుంకుమార్చన, సుద ర్శన హెూమం, ప్రత్యేక పుష్ప యాగం, శ్రీ వెంకటేశ్వర స్వా మి కళ్యాణం, గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నట్లు దేవ స్థానం అధ్యక్షులు శ్రీ కొత్త శ్రీనివాసరావు తెలి పారు. ప్రతి శుక్రవారం రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు గట్టా రమేష్, కొత్త ప్రభాకర్ రావు, దోగిపర్తి వెంకట సుబ్బారావు, అనుమాల శెట్టి వెంకట సురేష్ బాబు, వల్లంపట్ల సురేష్ కుమార్, ఆత్మకూరి వెంకట సుబ్బారావు, ఊటుకూరి కోటి స్వామి గుప్త, వల్లంపట్ల శ్రీనివాస్, కూటమి ప్రభుత్వ మండల తెలుగు యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణతో పాటు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం: డాక్టర్ కట్టా



బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం లో శ్రీ వెంకటేశ్వరా పాలి క్లినిక్‌ను బుధవారం ప్రారంభించిన డా. కట్టా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుపరిచితులు వైద్య రంగం లో విశేష అనుభవం కలిగిన ప్రముఖ వైద్యులు, వైద్య సార్వాబౌమ బిరుదాంకితులు బాపట్ల మండల పరిధిలోని ఈతేరు గ్రామ వాసి డా. కట్టా సుగుణ్యారావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరా పాలి క్లినిక్ ఎం డి రమేష్ ' సహకారం తో కర్లపాలెం లోని పేరలి రోడ్డు లో శ్రీ వెంకటేశ్వరా పాలిక్లినిక్ ను నూతనం గా ప్రారంభించారు .ప్రతీ రోజు సాయంత్రం 5గం. నుంచి 8 గం. వరకు డా. సుగుణ్యారావు అందుబా టులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా డా. సుగుణ్యారావు మాట్లా డుతూ నిరుపేదలకు నామమాత్రం ఫిజులతో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం తో కర్లపాలెం లో వైద్య కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10గం. నుంచి 2గం. వరకు బాపట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరా పాలిక్లినిక్ నందు అందుబాటులో ఉంటానని తెలిపారు.నెల లో రెండవ శనివారం, నాలుగో శనివారం పేదలకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులలో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు

## ఆత్మకూరు గ్రామసభలో ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూరు గ్రామ సభలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్వహించిన రీసర్వే మొత్తం తప్పుల తడకని, ఒకరి భూమిని మరొకరి పేరు మీద ఆన్‌లైన్ చేయడం, భూవిస్తీర్ణంలో హెచ్చు తగ్గులు లాంటి అనేక పొరపాట్లు జరిగాయన్నారు. వాటిని సరిచేసుకునేందుకు రైతులు నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. భర్త మరణించిన పక్షంలో భార్య పేరు మీద మ్యుటేషన్ చయడానికి కూడా నెలల తరబడి ఎందుకు తిప్పుకుంటున్నారని అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. గ్రామసభల్లో వచ్చిన అర్జీల గురించి పట్టించుకోకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులపై రైతుల్లో రోజు రోజుకు అసహనం పెరిగిపోతోందని, ఇకపై రైతుల నుంచి వచ్చే ప్రతి అర్జీని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఒక సమస్యపై గ్రామ సభలో అర్జీ ఇస్తే మళ్లీ గ్రామ సభ జరిగే లోపే దానికి పరిష్కారం చూపాలన్నారు. రెవిన్యూలో ప్రక్షాళన జరగాలని, అధికారులు ఇకనైనా పనితీరు మార్చుకోకపోతే రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో భూములకు సంబంధించి సమస్యలు వచ్చినప్పుడు, ముందుగా గ్రామ పెద్దలు వాటిని అక్కడికక్కడే పరిష్క రించేలా చొరవ చూపాలన్నారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ గ్రామసభల్లో అర్జీ ఇచ్చిన తరువాత పరిష్కారం అయ్యే వరకు నిరంతర పరిశీలన ఉంటుందని చెప్పారు. స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకపోతే సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టి.శ్రీనివాసులు, ఎంపిడిఓ బి.సురేష్, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లి అవినాష్, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, పార్టీ నాయకులు బెల్లం కృష్ణ మోహన్, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, దేవినేని హనుమంతరావు, అమరనేని శ్రీహరి, అమరనేని నాగయ్య, నాళం నారాయణరావు, పరమేశ్వ రరావు మండలంలోని గ్రామపార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నగరంలోని నిర్మల్ నగర్‌లో సంఘ కార్యాలయంలో ఎన్నికల అధికారి న్యాయవాది ముప్పరాజు నాగేశ్వరరావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన జిల్లా అధ్యక్షునిగా మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా అబ్బూరి నవీన్ కుమార్, పావులూరి బాపయ్యచౌదరి, కోటపాటి కాశీరావు, కోశాధికారిగా మందాడి రాఘవరావు, సంయుక్త కార్యదర్శిగా రావుల పద్మజ, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతన వర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఉగ్ర టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియామకం పట్ల హర్షం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియమితులవడంపై మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం జిల్లాలో టిడిపికి బలమైన దిశానిర్దేశం చేసే నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యమాల నుంచి ఎదిగి, ప్రజా సమస్యలపై అచంచల నిబద్ధతతో ముందుకు సాగుతున్న నాయకుడిగా ఎమ్మెల్యే ఉగ్రకు ప్రత్యేక గుర్తింపు ఉందని నరసింహారావు పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో నడిపించే సామర్థ్యం కార్యకర్తల్లో నమ్మకం నింపే నాయకత్వ లక్షణాలు ఆయనకు సహజమని ప్రశంసించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి, పార్టీ పున: వ్యవస్థీకరణలో ఎమ్మెల్యే ఉగ్ర నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉగ్ర మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, తెలుగుదేశం పార్టీకి, ప్రకాశం జిల్లాకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రంకు రోడ్డులో మార్కింగ్ ప్రారంభం



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని ట్రంకురోడ్డు విస్తరణ పనులకు నగరపాలక సంస్థ అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్డు విస్తరణకు సంబంధించి 80 అడుగుల మేర మార్కింగ్ ఇచ్చే పనులు బుధవారం ప్రారంభించారు. కమిషనర్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో టౌన్‌ప్లానింగ్ సర్వే సిబ్బంది ఈ పనులు చేపడుతున్నారు. ట్రంకురోడ్డును మధ్యస్థంగా లెక్కతీసుకొని రోడ్డుకు అటు వైపు 40 అడుగులు, ఇటువైపు 40 అడుగులకు బుధవారం మార్కింగ్ ఇచ్చారు. ఈరోడ్డు ప్రస్తుతం కొన్ని చోట్ల 42 అడుగులు, మరికొన్ని చోట్ల 49 అడుగులుగా మాత్రమే అందుబాటులో ఉంది. ఈరోడ్డును మొదట 100 అడుగులు విస్తరించాలని ప్రతిపాదించినప్పటికీ స్థానిక వ్యాపారులు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో పలు ధపాలుగా చర్చలు జరిపిన తరువాత ఆరోడ్డును 80అడుగులుగా విస్తరించాలని నిర్ణయించారు. జెఎంబి చర్చి నుంచి పాత మార్కెట్ వరకు 80 అడుగులు విస్తరించాలని నిర్ణయించి ఈమేరకు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు. కౌన్సిల్ తీర్మానం అనంతరం ఫేజ్-1లో ట్రంకురోడ్డును 80 అడుగులకు విస్తరించాలని మాస్టర్ ప్లాన్‌లో రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్‌ను కూడా ఆమోదించారు. సంక్రాంతి పండుగ తరువాత రోడ్డు విస్తరణ పనులు నిర్వహించాలని వ్యాపారులు కోరడంతో అందుకు ఎమ్మెల్యే జనార్దన్, కార్పొరేషన్ అధికారులు అంగీకరించారు. ఈక్రమంలో ట్రంకు రోడ్డును 80 అడుగులకు విస్తరిస్తే ఎన్ని షాపులకు నష్టం వస్తుంది...? పూర్తిగా నష్టపోయే షాపులు ఎన్ని...? పాక్షికంగా నష్టపోయే షాపులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను మరోసారి సేకరించాలని కార్పొరేషన్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ సర్వే విభాగం సిబ్బంది బుధవారం ట్రంకురోడ్డులో పర్యటించి మార్కింగ్ ఇచ్చే పనులను మొదలు పెట్టారు.

# పెళ్లిలో దొంగతనం

## చాకచక్యంగా కేసును చేధించిన పోలీసులు, నిందితులు అరెస్టు

## రూ.20లక్షల 20వేల విలువైన సొత్తు స్వాధీనం - మీడియాతో జిల్లా ఎస్పీ రాజు వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పెళ్లిలో జరిగిన దొంగతనం కేసును ఎట్టికేలకు పోలీసులు చేధించారు. సుమారు రూ.20,20,000 విలువైన సొత్తును రికవరీ చేసుకున్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు కేసుకు సంబంధించిన కేసు వివరాలను తెలియజేశారు. ఫిర్యాదుదారుడు గుండవరపు కిశోర్ కుమార్ తన అమ్మాయి వివాహాన్ని గత నెల 27వ తేదీన ఒంగోలులోని బృందావనం కళ్యాణ మండపం జరుపుతుండగా రాత్రి సుమారు 22.00 గంటల సమయంలో పెండ్లి పనులు చూస్తూ ముహూర్తం సమయంలో సుమారు 158 గ్రాముల బంగారు నగలు, రూ 1,35,000 డబ్బులు ఉన్న బ్యాగ్ పక్కన పెట్టి, వధువరులను దీవించడానికి వెళ్ళగా ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సదరు డబ్బులు, బంగారు నగలు ఉన్న బ్యాగ్‌ను దొంగిలించుకొని పారిపోయారు. బంగారు కడియం సుమారు 50 గ్రాములు, చైన్,పులి గోరు డాలర్ సుమారు 30 గ్రాములు, బంగారు చైన్ సుమారు 50 గ్రాములు, రెండు బంగారు డైమండ్ ఉంగరాలు సుమారు 18గ్రాములు, బంగారు చెవి కమ్మలు సుమారు 10 గ్రాములు ఉన్నారు. మొత్తం సుమారు 158 గ్రాములు, రూ 1,35,000 డబ్బులు. మొత్తం విలువ సుమారు రూ 20,30,000 ఉంటుంది. స్వాధీనం చేసుకున్న సొత్తు 1. బంగారు కడియం సుమారు 50 గ్రాములు, 2. బంగారు చైన్ మరియు పులి గోరు డాలర్ సుమారు 30 గ్రాములు, 3. బంగారు చైన్ సుమారు 50 గ్రాములు, 4. రెండు బంగారు డైమండ్ ఉంగరాలు సుమారు 18 గ్రాములు, 5. బంగారు చెవి కమ్మలు సుమారు 10 గ్రాములు, మొత్తం సుమారు 158 గ్రాములు, రూ 1,25,000 డబ్బులు. మొత్తం విలువ సుమారు రూ 20,20,000 రూపాయలు. ముద్దాయిలు 1. హరిఓం తండ్రి దినేష్ (25) రాజ్ ఘర్ జిల్లా, మధ్య ప్రదేశ్ రాష్ట్రం. 2. వికాస్ (21) రాజ్ ఘర్ జిల్లా, మధ్య ప్రదేశ్ రాష్ట్రం, ఇద్దరు చట్టంతో సంఘర్షణ పడిన బాలురు. ఈనెల 14వ తేదీన సాస్ని నివాసి గ్రామం, గుల్ఖేడి, రాజ్‌ఘర్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ముద్దాయిల ఇంటి వద్ద అదుపులోకి తీసుకొన్నారు. ఈకేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు చెయ్యగా, ఒంగోలు తాలుకా సీఐ టి.విజయ కృష్ణ తన సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని అన్నీ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి, రాజ్ ఘర్ జిల్లా, సాస్ని నివాసి గ్రామంలో ముద్దాయిలను, చట్టంతో సంఘర్షణ పడిన బాలురులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బంగారు నగలు, డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు తాలూకా సీఐ టి.విజయకృష్ణ, తాలూకా ఎస్సైలు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి,అందరికి రివార్డ్స్ ప్రకటించారు.



### మహిళా దొంగ అరెస్టు

ఆటోలో ప్రయాణిస్తున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకుని బంగారం దొంగతనాలకు పాల్పడిన మహిళను కూడా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలియజేశారు. సుమారు రూ.10 ,00,000 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. మద్దిపాడు మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోని, గ్రోత్ సెంటర్, నేషనల్ హైవే - 16 రోడ్డు, గుంటూరు నుండి ఒంగోలు రోడ్డు మధ్యలో మద్దిపాడు ఎస్సై ముద్దాయిని అరెస్టు చేసినట్లు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఆమెను పట్టుకొని అరెస్టు చేసి ఆమె వద్దనుండి బంగారపు చంద్రహారం 01. మొత్తం 01, 2. బంగారపు గొలుసు-01, 3. బంగారపు నల్లపూస దండ 10,00,000 విలువ ఉన్నవాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకోవటంలో, అలాగే ముద్దాయిని అరెస్ట్ చేయటంలో ప్రతిభ కనపర్చిన మద్దిపాడు ఎస్సై జి.వెంకటసూర్య, కానిస్టేబుళ్లను అభినందించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## విరాళాలు సేకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలో విరాళాలు సేకరించడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు గారు మాట్లాడుతూ సిఐటియూ అఖిలభారత మహాసభలు మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో కార్మికులు, రైతాంగం, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్ణయిస్తారని కార్మిక కర్షక ఐక్యతో ప్రైవేటీకరణ విధానాల మీద పోరాటాలు రూపొందించనున్నారని ఈ సభలు జయప్రదం కోసం విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.ఆంజనేయులు, రై సంఘం జిల్లా నాయకులు టి శ్రీకాంత్ అబ్బూరి వెంకటేశ్వర్లు బెదవాడ శ్రీను కొమ్మెద శ్రీనివాస్ రెడ్డి టి రామారావు పి ఏడుకొండలు పద్మ తదితరులు పాల్గొన్నారు

## నేడే మాల మహానాడు కమిటీ సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ మాల ఉద్యోగులు, మాల మహానాడు కమిటీ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం సమావేశం వేదిక నరవ రోడ్డు ముత్తుముల భాస్కర్‌రెడ్డి కళ్యాణ మండపం ఎదురు సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించబడును. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న మాల ఉద్యోగులు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబల్లి అశోక్ బాబు హాజరవుతున్నారు. గిద్దలూరు నియోజకవర్గ మాలలు, మాల ఉద్యోగులు, మాల మహానాడు కమిటీ మీటింగ్‌ని జైప్రదం చేయాల్సిందే కోరారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ముందున్న వాహనాన్ని ద్విచక్ర వాహనదారు ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన టోల్ ప్లాజా సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం టంగుటూరు గ్రామంలోని ముదిరాజుపాలెంకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి అనుమల అరుణ్ చంద్ 19 మంగళవారం వల్లూరు సమీపంలోని పేస్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతూ కాలేజీకి వెళ్లి, అక్కడి నుండి ఒంగోలుకి తన ద్విచక్ర వాహనంతో బయలుదేరి తిరిగి రాత్రి 12గంటల సమయంలో టంగుటూరుకు బయలుదేరి అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ టోల్ ప్లాజా సమీపంలో ముందున్న కంటైనర్ లారీని వెనక నుండి గుద్దుకొని బలమైన రక్త గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం

టంగుటూరు, మేజర్‌న్యూస్:

స్థానిక శాఖ గ్రంథాలయంలో 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 50 రూపాయలు చొప్పున 500 రూపాయలతో గ్రామానికి చెందిన మాజేటి మాధవరావు నగదు చెల్లించినట్లు గ్రంథాలయ కార్యనిర్వాకులు గుమ్మడి వర్ధన్ రాజు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి గ్రామంలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సభ్యత్వంకు సంబంధించిన రుసుము చెల్లిస్తే గ్రంథాలయం అభివృద్ధి చెందుతుందని వర్ధన్ రాజు తెలిపారు.

# రౌడీ షీటర్లకు చీమకుర్తి సి.ఐ కౌన్సిలింగ్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చీమకుర్తి సీఐ దాసరి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం చీమకుర్తి మండల పరిధిలోని 25 మంది రౌడీలు , మరియు చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీస్ స్టేషన్ నందు చీమకుర్తి సి.ఐ గారు కౌన్సెలింగ్ నిర్వహించారు. సి.ఐ., ప్రసాద్ రౌడీ షీటర్లను ఉద్దేశించి. మాట్లాడుతూ ఎటువంటి నేరాలలో కుడా పాల్గొనకుండా ఉండాలని, లేనిచో చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, సమాజంలో మంచి వ్యక్తులుగా మారాలని సూచించారు. చట్టం పట్ల గౌరవం కలిగి కుటుంబం సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

# 50 సిసి కెమెరాలు బహుకరణ

**క్విస్ కళాశాల అధినేత కల్యాణ్ చక్రవర్తికి ఎస్పీ అభినందనలు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: నేరాల నివారణ, దర్యాప్తులో సిసి కెమెరాలు ఒక ముఖ్యమైన మూల స్తంభంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు సులభతరం అవడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన భద్రత కల్పించడంలో సహాయపడుతున్నాయి. ఈ క్రమంలో ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, గుర్తింపునకు గాను క్విస్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్. సూర్యకల్యాణ చక్రవర్తి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 50 సిసి కెమెరాలు ఏర్పాటు కోసం అవసరమైన అన్నీ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ సేవలకు సన్మానం



పంగులూరు, మేజర్‌న్యూస్: తమ ఉద్యోగ బాధ్యతలను ఉత్తమంగా నిర్వహిస్తూ, అందరి మన్ననలు పోందడం అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూపారాణి అన్నారు. బుధవారము జె.పంగులూరు మండల పరిధిలోని రేణంగివరం, పంగులూరు పంచాయితీ కార్యదర్శు లుగా పనిచేసి డిప్యూటీ ఎంపీడీవో లుగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన యల్.సునీత , బి.రాంబాబు లకు మండల కేంద్రం పంగులూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో జె.పంగులూరు మండలం లో పంచాయతీ కార్యదర్శులుగా సునీత, రాంబాబు సమర్థవంతంగా పనిచేశార న్నారు. ఆయా గ్రామాల్లో ఉత్తమ సేవ లందించి ప్రజలందరి మన్ననలు పొందా రన్నారు. పంచాయితీ కార్యదర్శుల స్థాయిలో చేసిన సేవలను గుర్తుచేసుకొని ప్రశంసించారు. అనంతరం సునీత, రాంబాబు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె సుమంత్, ఎన్జీవో పి శ్రీనివాసులు రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం శేఖర్, చింతల సహదేవుడు, ఓబులరెడ్డి, సింగర్, మురకొండ సుబ్బారావు, రాయని వెంకట సుబ్బారావు, గాదె బ్రహ్మరెడ్డి పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పెన్షనర్ల దినోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురం లోని పెన్షనర్ల భవనంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. పొదిలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెన్షనర్ల హక్కులు మరియు వారి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. తొలుత ఎస్.టి.ఓ బి. చంద్రశేఖర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెన్షనర్ల జెండాను అసోసియేషన్ అధ్యక్షులు ఎ. వీరారెడ్డి, శేషారెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం పెన్షనర్ల హక్కుల కోసం చారిత్రాత్మక పోరాటం చేసిన డి.ఎస్. నాకారా చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం ద్వారా ఘన నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా 75 సంవత్సరాలు దాటిన సీనియర్ పెన్షనర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అసోసియేషన్ తరపున కృష్ణారావును కూడా సభ్యులు సన్మానించారు. కార్య క్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, కె ఎలమందరెడ్డి, ఏవి మనోరమాదేవి, కేజె మోహన్‌రావు, సిహెచ్ సుబ్బారావు, డిఎల్ నర సింహారావు, డివి సుబ్బారావు, కరీముల్లా బేగ్, రిటైర్డ్ డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ జి నాగేశ్వ రరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాల వెంకటే శ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాలనా పునర్ వ్యవస్థీకరణకు బీజం

**మొదటి పేజీ తరువాయి** ప్రతిపాదనలు అధికారుల పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**ప్రజలకు చేరువయ్యేలా పాలన**

కొత్త పంచాయతీలు ఏర్పడితే గ్రామీణ ప్రాంతాల్లో పాలన మరింత వికేంద్రీకృతమవుతుందని, అభివృద్ధి పనులు వేగంగా జరిగే అవకాశముందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తండాలు, దూర గ్రామాలకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరే అవకాశం పెరుగుతుందని భావిస్తున్నారు.

**రాజకీయంగా కూడా ఆసక్తి**

ఈ పంచాయితీలు విభజన అమలైతే పుల్లలచెరువు మండల రాజకీయాల్లోనూ కొత్త సమీకరణలు ఏర్పడే అవకాశముంది. కొత్త పంచాయతీలతో పాటు సర్పంచ్, వార్డు సభ్యుల సంఖ్య పెరగడం, స్థానిక నాయకత్వానికి అవకాశాలు విస్తరించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.

**ప్రభుత్వ నిర్ణయమే కీలకం**

ప్రస్తుతం ఇది ప్రఫోజల్ స్థాయిలోనే ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపితే 2026 ఎన్నికల నాటికి కొత్త పంచాయతీలు అమల్లోకి వచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలో పుల్లలచెరువు మండల అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక మలుపుగా మారుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

## క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా క్రీడాకారులకు ప్రోత్సాహం

**మొదటి పేజీ తరువాయి** ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, ఎటువంటి పరీక్షలు లేకుండా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. ఇటీవల నిర్వమించిన మెగా డిఎస్సీలో 421 మంది క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పెన్సింగ్ అసోసియేషన్‌కు గుర్తింపు లేదని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. కలెక్టర్లు జిల్లాలో వినూత్నమైన కార్యక్రమాల అమలు చేస్తు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు. జిల్లాలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కలెక్టర్లు పని చేయాలని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా కలెక్టర్లు పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లాల్లో రెవెన్యూ, భూసమస్యలు, ప్రజలరక్షణ, జీరో ప్రావర్టీ, పెన్షన్లు, సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తే జి.డి.పి రేటు పెరుగుతుందని ఆయన కలెక్టర్లకు చెప్పారు. ప్రకాశం జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్, జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.సి వెంకటేశ్వర్లు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా రవాణాశాఖ అధికారి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డికి బలసాని శుభాకాంక్షలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన జిల్లా రథసారధి, నాయకుడు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు.

# జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలకు మహిళా ఉపాధ్యాయినీలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని వివిధ పాఠశాలలో పని చేయుచున్న మహిళ ఉపాధ్యాయినులు మార్కాపురం డివిజన్ స్థాయి జరిగిన త్రో బాల్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి, ప్రథమ స్థానంలో నిలిచి 'కప్' కైవసం చేసుకుని, జిల్లా స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారని దోర్నాల మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్, మండల ఎస్.జి.ఎఫ్ కో-ఆర్డినేటర్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. విజేతలుగా నిలిచిన మహిళ ఉపాధ్యాయి నులు మార్కాపురం డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలు జడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) మార్కాపురం క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 15, 16వ తేదీన త్రో బాల్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించి, డివిజన్ విజేతలుగా నిలిచారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల వేదిక. మహిళా ఉపాధ్యాయ త్రో బాల్ పోటీలను ఈ నెల 21, 22 వ. తేదీలలో ప్రకాశం జిల్లా ఒంగోలు నందు జరగనున్న పోటీ ల్లో దోర్నాల మండలం జట్టు ప్రాతినిధ్యం వహిం చనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతా యని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడి జిల్లా స్థాయిలో రాణించి, మన మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ - 1 బి.మస్తాన్ నాయక్ , ఎంఈఓ.- 2 కొండలరావు, ప్రధానోపాధ్యాయులు, పి.మోహం తు నాయక్ (జెడ్. పి. హెచ్ .ఎస్ - ఆర్ .సి .కోట) ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, పి.తులసీ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొని విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయ క్రీడాకారిణులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



## కె.బిట్రగుంటలో పశు వైద్య శిబిరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం రాష్ట్ర పశు గణ అభివృద్ధి సమస్త మరియు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆర్థిక సహకారంతో బుధవారం నిర్వహించినట్లు జరుగు మల్లి పశు వైద్య అధికారి జె శ్రావణి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ శిబిరంలో పసుపు పోషకుల పశువులకు పలు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు ఆమె సందర్భంగా తెలిపారు. లింగ నిర్ధారిత వీర్యాన్ని వాడటం వలన 90 శాతం ఆడదోడలు మాత్రమే పుడతాయని ఒక ఇంజక్షన్ 150 రూపాయలు ఈ అవకాశాన్ని పశు పోషకులు సదినియోగం చేసుకోవాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి యువనేత డి.వినోద్, బ్రహ్మయ్య, హరి, కామేపల్లి పశువైద్యాధికారి స్వాతి, ఉప్పలపాడు పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, పొన్నలూరు పశువైద్యాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకంపై మోడీ ప్రభుత్వం చేస్తున్న చట్టాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సిఐటియు నాయకులు ట్రంకు రోడ్డు నాలుగు కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2025ను రద్దుచేసి 2025 పేరుతో 197 బిల్లులు తెచ్చారని బిల్లు చట్టం అయితే ఉపాధ్యాయ చట్టం తల లేని మొండిముగా తయారవుతుం దని తెలిపారు. 90శాతం ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం 10శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ఉండేదని ఇప్పుడు 40శాతం వాటాలు రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పడం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివే యాలని కుట్రలో భాగంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజెస్, సిఐటియు నాయకులు టి.రాము, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంకయ్య, సుబ్బారావు, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జల సురక్షతో ట్యాంకులు పరిశుభ్రం: ఎంపిడివో




కొమరోలు, మేజర్‌న్యూస్: జల సురక్ష మాసం కార్యక్రమం ద్వారా ట్యాంకులన్నీ పరిశుభ్రమై క్లోరినేషన్ ద్వారా శుద్ధ జలాన్ని ప్రజలకందించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని రూపొందించారని స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం బుధవారం మండలంలోని జల సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జెనిహెచ్ చెన్నారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులతో కలిసి దద్దవాడ గ్రామపంచాయతీలో జరుగుతున్న జల సురక్ష మాసం కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. కంకరవానిపల్లి గ్రామంలోని ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ పైకి ఎక్కి స్థానిక ఏఇని, సిబ్బందిని ట్యాంకులోకి దించి ట్యాంక్‌ను శుభ్రపరిచి అనంతరం ట్యాంక్‌లో క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే ఇతర గ్రామంలో జివిఎల్ఎస్ఆర్ ట్యాంకులు జల సురక్ష ను చేపట్టి, పరిసర ప్రాంతంలోని పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లించడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాలలో ఐఇసి కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు జల సురక్ష కార్యక్రమం పై అవగాహన కలిగించడం జరిగింది. అలాగే కొమరోలు, పుల్లారెడ్డి పల్లె, తాటిచెర్ల గ్రామపంచాయతీ లోని ట్యాంకులు క్లీనింగ్, రిపేర్లు చేయించి పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ జల సురక్ష మాసాన్ని ప్రకటించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా అధికారులు సిబ్బందితో పర్యవేక్షణతో పాటు, పనులు జరిగేలా చూసి శుద్ధ జలాన్ని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, గ్రామస్తులకు అవగాహన పరిచి తద్వారా ఒక్క మాసం శుద్ధ జలాన్ని తీసుకోవడమే కాకుండా, రెగ్యులర్‌గా శుద్ధ జలాన్ని పొందడానికి సిబ్బందికి సహకరిస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించే దిశగా ప్రజలు తోడ్పాటు అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, జయలక్ష్మి, రమణ, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు జిల్లెళ్ల విష్ణునారాయణరెడ్డి, చంద్రకళ దంపతుల కుమారుడు జిల్లెళ్ల నవీన్ రెడ్డి వివాహం ఇటీవల జరగ్గా బుధవారం కోవిలంపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులు జిల్లెళ్ల నవీన్ రెడ్డి దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, పలువురు ప్రముఖ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## చింతలపాలెంలో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతల పాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శనగ పంటలో ఎరువుల యాజమాన్యం సాయిల్ టెస్ట్ అదారిత పైన పురుగుల మందుల యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయం పద్ధతుల పైన రైతులకు అవగాహన కల్పించారన్నారు.

# పేదల ఆకలి నింపడం మహాభాగ్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నరవ రోడ్డు కాశిరెడ్డి గుంట నందు ప్రతి బుధవారం పేదలు నిరుపేదలు వసతి లేని వారికి దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు.ఈ బుధవారం మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రిచే ప్రశంసలు పొందిన మార్కాపురం రాంభూపాల్ రెడ్డి వారి ధర్మపత్ని ఉపాధ్యాయురాలు మార్కాపురం శారదలు 6500 ఆర్థిక సహాయ సహకారాలు అందించి కాశినాయన దగ్గర భోజనం ఏర్పాటు చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని మార్కాపురం రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రత్యేకంగా ఆయుర్వేద భోజనంతోపాటు అరటిపండు లడ్డు అందించారు. ఆర్థిక సహాయం అందించినందుకు శ్రీ శ్రీ భగవాన్ ఆర్థిక సహాయం అందించి నందుకు కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమ కమిటీ తరపున భూపాల్ రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డి రామాంజనేయరెడ్డి విశ్రాంత లెక్చరర్ వడ్డీ వీరారెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముల్లపాడు చక్రం, రిటైర్డ్ ఆర్టిసి కంట్రోలర్ వెంకటేశ్వర్లు, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, బిజెపి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బాదుల్లా, ఎలక్ట్రికల్ ఇంజనీర్ బాలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షుడి ఎన్నిక పట్ల టిడిపి నాయకుల సందడి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాస సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముత్తి రెడ్డి, మండల రైతు అధ్యక్షులు రమణారెడ్డి, తెలుగుదేశం నాయకులు మాజీ టిడిపి అధ్యక్షులు వెంకటరెడ్డి చిట్టి నరసింహారావు సొలోమోను రాజు మౌలాలి కారంపూడి వెంకటేశ్వర్లు కామిరెడ్డి వెంకటరెడ్డి ఏరువ చెంచు రెడ్డి, పోకల పుల్లారెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేపై శిక్షణ



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై గ్రామ సచివాలయ సిబ్బంది అందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఎంపీడీవో పి.అజిత తెలిపారు. సచివాలయం సిబ్బందికి ప్రతి రోజూ హాజరు పట్టిక వెయ్యాలి మరియు ప్రభుత్వం నుంచి వచ్చే సర్వేలన్నీ సరైన సమయంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అజిత, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమి పాఠశాలలో శక్తి యాప్‌పై అవగాహన




చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో బుధవారం చీరాల పట్టణంలోని శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు, చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ. హరిబాబు, పీసీ కే. సుబ్బారావు పాల్గొన్నారు. శక్తి యాప్ ఉపయోగాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లపై అప్రమత్తత గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయంలో 100, 112 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.సిహెచ్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ పాల్ రుఫస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు
### బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్ వద్ద ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు బుధవారం సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ప్రధానంగా పొట్టవారిపాలెం అడ్డరోడ్డులో గుంటూరు కర్నూలు రహదారి తో పాటు అద్దంకి నార్కెట్పల్లి హైవే మరియు కర్ణాటక వెళ్లే వాహనాలు ప్రధానంగా వాహనాలు వెళుతున్న నేపథ్యంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న తరుణంలో ఇటీవల ఎస్పీ అడ్డ రోడ్డు జంక్షన్ ను సందర్శించి సిఐ వెంకట్రావుకు ఎస్సై పట్టాభి రామయ్యకు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు బుధవారం స్థానిక టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మీ సుందర్భంగా స్థానిక నామ్ హైవే వారు వందమంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు ఎస్పీ ఆదేశాల మేరకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రామాంజనేయుల తో పాటు సీఐ కె వెంకటరావు ఎస్సై మేదరమెట్ల పట్టాభి రామయ్య స్థానిక టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎంపిడివో



పంగులూరు, మేజర్‌న్యూస్: సమాజానికి క్రీస్తు బోధనలు అనుసరణీయ మని పంగులూరు ఎంపీడీవో కే స్వరూపరాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి కె.స్వరూపరాణి అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రీస్తు బోధనల వల్ల కలుగు మంచిని పాస్టర్స్ కె.ప్రభాకర్, జె.రవికుమార్ వివరించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె సుమంత్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు గుర్రంశేఖర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.హనుమంతరావు, ఏపీవో కె.సంతోషం, టంగుటూరు మండల ఎన్జీవో ఎల్.సునీత పంచాయతీ కార్యదర్శులు ఆర్.ఎలెన్ కుమార్, డి.నిర్మల తమ సందేశాలను వినిపిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్జీవో పి శ్రీనివాసులరెడ్డి, పంచాయితీ కార్య దర్శులు, కార్యాలయ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



పొదిలి మేజర్‌న్యూస్: స్థానిక పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో బుధవారం పొదిలి, కొనకనమెట్ల, తర్లుపాడు మండలాల పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు వ్యక్తిగత జీవితాలనే కాకుండా, వారిపై ఆధారపడిన కుటుంబాలను కూడా రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి పోలీస్ రికార్డుల్లో పేరు నమోదైతే, జీవితాంతం కోర్టులు మరియు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, దీనివల్ల ప్రశాంతత కరువవుతుందని హెచ్చరించారు.సమాజంలో గౌరవం: చెడు మార్గాలను విడనాడి, సత్ప్రవర్తనతో మెలగడం ద్వారా సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నేటి యువతరం చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు లోనై నేరాల వైపు మళ్లుతున్నారని, అటువంటి వారు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రమశిక్షణతో మెలగాలని డీఎస్పీ సూచించారు.కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రాజేష్ కుమార్, పొదిలి ఎస్సై వి వేమన, కొనకనమెట్ల ఎస్సై బి శ్రీకాంత్, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ స్థాయి కరాటేలో జోయాసిద్ధి ప్రతిభ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెస్ కరాటే స్కూల్ విద్యార్థినీ షేక్ జోయాసిద్ధికి 69వ జాతీయ పాఠశాల కరాటే ఆటల పోటీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని డాలి కాలేజీలో ఈనెల 15న జరిగిన 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో బాలికల అండర్ 14లో 50కేజీల విభాగంలో షేక్ జయసిద్ధికి ఆంధ్రప్రదేశ్ తరుపున తృతీయ స్థానం సాధించడం జరిగింది. పేద కుటుంబ నుంచి వచ్చిన జోయా సిద్ధి తండ్రి మార్కాపురంలో ఏసి మెకానిక్‌గా పనిచేస్తున్నారు. మార్కాపురం ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే చీఫ్ ఎగ్జామినర్ మారంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోట సత్యనారాయణ ప్రసాద్ తెలియచేశారు.





# సామర్థ్యాల పెంపుపై శిక్షణ

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఆదేశాల మేరకు బుధవారం ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో కార్పొరేషన్ పరిధిలోని శానిటరీ, అమినిటీ మరియు వెల్ఫేర్ సెక్రటరీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమము స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా తీర్చిదిద్దాలంటే ప్రజలంతా చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చినప్పుడు వారికి అందించాలని కోరారు. స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా



తీర్చిదిద్దవచ్చు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి, పొడి, హానికర ప్లాస్టిక్ వేస్ట్ ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డు లో ఏ విధంగా నిర్వహి ంచాలనే అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. యంయస్‌డబ్ల్యూ బల్క్‌వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యంయ ఎస్‌డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా కె. శ్రీనివాస్, హరీష్ పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది. పురపాలక ప్రజలలో మార్పు రావాలంటే ముందు గా మన ప్రవర్తనలో మార్పు రావాలని కమీషనర్ గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డికి ఘన సత్కారం



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక అయ్యప్ప దేవస్థానంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని బుధవాబుధవారంగురుస్వాములు మరియు అర్చకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త తూమాటి నరసింహారెడ్డి గత 11 ఏళ్లుగా ప్రతి ఏటా లక్ష రూపాయలను అయ్యప్ప స్వాముల అన్నప్రసాద వితరణ కోసం విరాళంగా అందజేస్తున్నారు. ప్రస్తుత విరాళం అందజేసే సమయంలో నరసింహారెడ్డి అందుబాటులో లేకపోవడంతో, ఆయన తరపున ఆయన మిత్రులు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాకా వెంకటరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షిస్తూ అర్చకులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆకలియుగ దైవం అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మనసారా కోరుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో పెద్దసంఖ్యలో అయ్యప్ప మాలధారులు, భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సామిత్వ గ్రామసభలు

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం గురిజేపల్లి గ్రామాలలో బుధవారం సామిత్వ గ్రామసభలు నిర్వహించినట్లు. ఎండిఓ జ్యోతిర్మయి తెలిపారు గురువారం సంతమాగులూరు పాత మొగులూరు ఏల్చూరు గ్రామాలలో సామిత్వ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ప్రజలు ఈ గ్రామ సభలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నేడు కుందుర్రులో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలనుండి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో కాటూరి మెడికల్ కాలేజీ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


## అక్రమ రిజిస్ట్రేషన్‌పై జెసి, రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు



పొదిలి, మేజర్‌న్యూస్: కోర్టు వివాదంలో ఉన్న ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశా రంటూ యర్రగొండపాలెంకు చెందిన అచ్చుత సుజాత బుధవారం ఒంగోలులో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రిజిస్ట్రార్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. తనకు న్యాయం చేయాలని, అక్రమ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె కోరారు. యర్రగొండపాలెం సర్వే నెంబరు 54-1బి 1బిలోని తన మామ అచ్చుత కోటిలింగయ్య స్వార్జిత ఆస్తిపై ఆమె భర్త ఆదినారాయణ మరణాంతరం సుజాతకు, ఆమె పిల్లలకు వారసత్వ హక్కులు ఉన్నాయి. అయితే, ఆ ఆస్తిపై ప్రస్తుతం మార్కాపురం కోర్టులో వివాదం నడుస్తోంది.కేసు కోర్టులో ఉండగానే, యర్రగొండపాలెం పరిధిలోని ఆస్తిని పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ టి. నరసింహారావు లంచాలకు మరిగి, తప్పుడు సమాచారంతో ఈ ఏడాది మే 13న (డాక్యుమెంట్ నెం. 2987/2025) రిజిస్ట్రేషన్ చేశారని సుజాత ఆరోపించారు. తన బంధువులు అచ్చుత రామకోటయ్య మరికొందరితో కలిసి కుట్ర పన్ని, అసలు పత్రాలు తన వద్దే ఉన్నప్పటికీ దొంగ దస్తావేజులు సృష్టించారని ఆమె పేర్కొన్నారు.పొదిలి సబ్ రిజిస్ట్రార్ నీరజను కూడా కలిసిన బాధితురాలు అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోని పక్షంలో రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

## జిల్లా రథసారథి ఉగ్రకు గంటా అభినందనలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ప్రజా నాయకుడు కనిగిరి అభివృద్ధి ప్రదాన, కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మండల టిడిపి నాయకుడు గంటా శ్రీనివాసరెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రాజకీయాల్లో టిడిపి మరింత బలంగా ఎదగాలని, ప్రజల మన్ననలు సంపాదించాలన్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

బాపట్ల మేజర్ న్యూస్ ప్రేమ, దయ, క్షమ, గుణాలకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు అని డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ క్రిస్మస్ కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. ఇలాంటి క్రిస్మస్ సంతోషాలు అందరి జీవితాల్లో వెల్లివిరియాలని కోరారు. మనం అందరితో సమాధానం కలిగి ఉండాలని డిఆర్ఓ చెప్పారు. కుల, మత బేషజాలు మాని సోదరుభావంతో కలిసి ఉండాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమే సమానత్వం పాటించడమన్నారు. మంచి మనసుతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు తెలిపారు. అందరికీ ఆయన ప్రేమను పంచి పెట్టారని, అదే మాదిరిగా బేధాభిప్రాయాలు లేకుండా సమానత్వంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని జిల్లా సమాచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు వెంకట్రమణ అన్నారు. ఉద్యోగులంతా సమానత్వం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పేరాల పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. పదవులను బాధ్యతగా స్వీకరించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తా మని వారు తెలిపారు. సంఘ సభ్యులు సమస్యల పరిష్కారానికి సంఘటి తంగా కృషి చేస్తామని కోరువాడ సత్యనారాయణ తెలిపారు. ఈనెల 2వ తేదీన చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గం తన పదవులను బాధ్యతగా స్వీకరించి, సంఘ సభ్యుల సమిష్టి కృషితో అభివృద్ధికి తోడ్పాటుగా ముందుకు సాగుతుందని స్పష్టం చేసింది. కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు వల్లూరి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వల్లూరి శ్రీనివా సరావు, కోశాధికారి మేడిశెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## సైన్స్ ఫెయిర్‌లో గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయిని నీలిమకు ప్రథమ స్థానం

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండల స్థాయి విద్యా–వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాశాఖాధికారి జె. సుబ్బయ్య బుధవారం దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు వ్యక్తిగత మరియు గ్రూపు విభాగాల్లో సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని బత్తుల నీలిమ 'ప్రకృతి వనరులతో సుస్థిరాభివృద్ధి' అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టుతో ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించారు. విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో దేశాయిపేట హైస్కూల్ విద్యార్థులు, గ్రూపు విభాగంలో ఆమోదగిరిపట్నం మరియు దేశాయిపేట హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలు ఈ నెల 19న బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా–వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా కె. షణ్ముఖి, ఎన్. సూర్యనారాయణ, జె. శ్రీనివాసరావు వ్యవహరించారు. విజేతలను దేశాయిపేట, వేటపాలెం, ఆమోదగిరిపట్నం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి. విజయలక్ష్మి, డి. సరోజిని, ఎం. శేఖరరావు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ డి. శ్రీనివాసరావు, మాల్యాద్రి, ఏ.వి. సుబ్బారావు, కె. సోమశేఖర్, కె. సరళాదేవి, జి. గురుమణి, రాంబాబు తదితరులు అభినందించారు.

## జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవ ఉత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం భారతదేశంలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవంను జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో ఇంధనాన్ని ఆదా చేయడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ప్రధాన లక్ష్యం. ఇంధన వనరులు పరిమితమైనవి కావడంతో వాటిని జాగ్రత్తగా ఉపయోగించడం మన బాధ్యత అని భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కె .విజయబాబు వివరించారు. ఇంధనం మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి ఇంధన వనరులు లేకుండా మన జీవితం ఊహించలేము. అయితే వీటి అధిక వినియోగం వల్ల సహజ వనరులు తగ్గిపోతున్నాయి మరియు పర్యావరణ కాలుష్యం పెరుగుతోంది. అందుకే ఇంధన సంరక్షణ చాలా అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస చార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## సొంత గోతాలతో కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు ధాన్యం అమ్ముకోవడానికి సొంత గోతాలతో కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. బుధవారం మండల పరిధిలోని వడ్డివారిపాలెం,కైతేపల్లి పంచాయితీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ రైతులు సొంత గోతాలను తీసుకువస్తే ధాన్యాన్ని సేకరించి తిరిగి మళ్ళీ వారి గోతాలను వారికి అందజేసి ఒక్కొక్క గోతానికి నాలుగు రూపాయల 74 పైసలు సర్వీస్ ఛార్జీ కింద అందజేస్తారని తెలిపారు. ప్రతి రైతు మంచి గోతాలను ఎంపిక చేసుకొని ధాన్యాన్ని నింపాలని తెలిపారు. వరి పంట యంత్రాల ద్వారా కోయించిన రైతులు గడ్డిని కాలుస్తున్నారని అలా కాల్చడం వల్ల భూమిలోని కర్బన శాతం తగ్గిపోతుందని అంతేకాకుండా వాయు కాలుష్యం పెరిగి పంటకు అవసరమైన సూక్ష్మ క్రిములు కూడా చనిపోతాయని రైతులు అలా కాల్చి రెండో పంటను దిగుబడి రాకుండా చేసుకోవద్దని సూచించారు. ప్రతి రైతు రెండో పంట వేసే ముందు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించడం వల్ల అధిక దిగుబడులు పొందడానికి అవకా శం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ క్యారల్స్ చిన్నారులకు టోపీల పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: క్రిస్మస్ క్యారల్స్ సందర్భంగా బుధవారం అంబేద్కర్ నగర్లో 150 మంది చిన్నారులకు క్రిస్మస్ టోపీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తిట్ల నవీన్, అనూష దంపతులు, నవీన్ తల్లి కుమారి తిట్ల పాల్గొని చిన్నారులకు టోపీలు అందజేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బడుగు లక్ష్మణ్ మేరీల కుమారుడు వెంకట్ జన్మదినం సందర్భంగా కేక్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే మేడికొండ యేసయ్య–శ్రీదేవిల కుమార్తె రజని జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కరించాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను స్థిరమైన కాల పరిమితి ఉద్యోగులుగా మార్చాలని, వేతనాలు పెంచాలని తదితర న్యాయమైన ఆర్థికపరమైన డిమాండ్లను పరిష్కరిం టచాలని కోరుతూ ఎపి స్టేట్ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మండల ఎపిడిఓ కె. ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు డీఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బడుగు రమేష్, కార్యదర్శిగా మాచవరపు ప్రభుదాస్, సంయుక్త కార్యదర్శిగా వడ్లముడి రామకృష్ణ, కోశాధికారిగా షేక్ చాంద్ బిని నియమించినట్లు అధ్యక్షుడు బడుగు రమేష్ తెలిపారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ల బదిలీలు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ప్రమాద భద్రత, పదోన్నతులు, బకాయిల వేతనాల చెల్లింపు వంటి సమస్యలపై ఎంపిడిఓ కె. ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ లక్ష్మీకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి భీమా సంకల్ప్ 2.0 మెగా డ్రైవ్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: భీమా సంకల్ప్ 2.0 మెగా డ్రైవ్ ను ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిజాంపట్నం సబ్ పోస్ట్ ఆఫీస్‌లో నిర్వహిస్తున్నట్లు పోస్ట్ మాస్టర్ సయ్యద్ నజీర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, చిరు ఉద్యోగులు, ప్రజలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న తపాలా కార్యాలయంలో జీవిత భీమా చేసుకుంటే భద్రత కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ కుటుంబ భవిష్యత్తును పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉన్న పథకాల ద్వారా భద్రపరుచుకోవాలని అందుకు పూర్తి రక్షణ కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తక్కువ ప్రేమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చు అని చెప్పారు. సురక్ష, సువిదా, బాల్ జీవన్ భీమా, పథకాలు ఉన్నాయని తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకున్న వారికి పై తరహా భీమా రక్షణ ఉంటుందని వివరించారు. సురక్షిత భవిష్యత్ కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం మంచిదని ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## 'మన డబ్బులు - మన లెక్కలు' పట్ల అవగాహన



అద్దంకి మేజర్‌న్యూస్:గ్రామాల్లో సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఐ బి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె రవికుమార్ అన్నారు. స్థానిక మండల వెలుగు కార్యాలయంలో బుధవారం అద్దంకి, పంగులూరు మండలాలకు చెందిన గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు – మన లెక్కలు, లోకోస్, ఎం బి కె 2.0 కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి పి ఎం రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు సంఘాల ద్వారా చేస్తున్న ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత గ్రామ స్థాయిలో వి ఓ ఏ లు, క్లస్టర్ స్థాయిలో సీసీ లపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థిక భరోసాను కల్పించే లక్ష్యంతో నూతన యాప్ లను తీసుకురావడం జరిగిందన్నారు. ఆ యాప్‌ల ద్వారా సులభతరమైన పద్ధతిలో వారు చెల్లించిన నగదు లావాదేవీలు తెలుసుకోవచ్చన్నారు. చదు వు లేని మహిళలు సైతం వాయిస్ రికార్డర్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉందన్నారు. మహిళలు పొందే అన్ని రకాల రుణాలు, తిరిగి చెల్లింపు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. రాబోయే కాలంలో ఆన్లైన్ పనులను సులభతరమైన పద్ధతి లో చేసేలా అందుకు అవసరమైన 5 జి సెల్ ఫోన్ లను ఇచ్చేందుకు సెర్ప్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం లీగల్ కో ఆర్డినేటర్ లు కోరే విజయ భాస్కర్, ఓ శ్రీనివాసరావు లు మన డబ్బులు – మన లెక్కలు , లోకోస్ యాప్ ల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అద్దంకి, జె పంగులూరు ఏ పి ఎం లు జ్యోతి ప్రసాద్ బాబు, చవలం కోటేశ్వరరావు, ఆయా మండలాల సీసీ లు చాట్ల సాల్మన్, విజయరాణి, బ్రహ్మయ్య, వెంకయ్య, యేసయ్య, అకౌంటెంట్ లు శ్యామల, అనూష, గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా ఎస్.వెంకట రమణయ్య



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా యస్.వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోర్నాల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి: తహసీల్దార్ రవినాయక్

బల్లికురవ, మేజర్‌న్యూస్: అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులలో అవగాహన పెంపొందించుకోవటం అభినందనీయమని తాసిల్దార్ రవి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థుల రూపొందించిన వైజ్ఞానిక నమూనాలను ఆయన పరిశీలించారు. నేటి తరం విద్యార్థులు భావితరం క్వాంటం వ్యాలీ అవగాహన పట్ల ఆసక్తి చూపుతున్నారంటే, శాస్త్ర సాంకేతిక రంగాల వైపు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శ్రద్ధ చూపటం శుభపరిణామన్నారు. ఎంపీడీవో కుసుమ కుమారి మాట్లాడుతూ వ్యవసాయం, వైద్యం, శాంతి భద్రతల రంగాలలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకునే వైజ్ఞానిక రంగం పట్ల విద్యార్థులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలలో గ్రూపు ఆక్టివిటీలో ప్రథమ స్థానాన్ని అంబడిపూడి, వల్లాపల్లి, ఉప్పుమాగులూరు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సైన్స్ ఫెయిర్ అధికారిగా రామాంజనేయులు, ఎంఈఓ కే.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, విద్యార్థుల పర్యవేక్షకుడు అచ్యుత మోహన్, ఆయా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుటుంబంలోని అన్ని రకాల వివరాలను సేకరించడానికి ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వేను సిబ్బంది అందరూ కూడా బాధ్యతగా పనిచేసి సక్రమంగా నిర్వహించాలని బుధవారం స్థానకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ సానికొమ్ము సత్యం తెలియచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక మండల జిఎస్‌డబ్ల్యుయస్ ఆఫీసర్ ఎన్ఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ సత్యం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనేది కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, అలాగే గతంలో జరిగిన సర్వేలో దొర్లిన తప్పులను సవరించడానికి కూడా అవకాశం ఉండేలా సమగ్రంగా సర్వేను రూపొందించారని, ఈ సర్వేను నిర్వహించాల్సిన సచివాలయ సిబ్బంది అందరూ కూడా బాధ్యతాయుతంగా పనిచేసే సకాలంలో సర్వేలను పూర్తి చేసి పై అధికారులకు ఎప్పటికప్పుడు నివేదికలను అందచేస్తూ ఉండాలని సూచించారు. అనంతరం శిక్షకుడు కరిముల్లా సమగ్ర సర్వే నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిడిఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కొప్పెరపాడులో స్వామిత్వ గ్రామసభ

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలం తూర్పు కొప్పెరపాడు గ్రామ పంచాయతీ నందు స్వామిత్వ గ్రామ సభ నిర్వహించారు, ఈ స్వామిత్వ గ్రామ సభ నందు లబ్ధిదారులకు వారి యొక్క సరిహద్దులు, విస్తీర్ణం కు సంబంధించి  పి పి యం అందచేసి స్వామిత్వ యొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమములో  ఎంపీడీవో కె.స్వరూప రాణి , డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ , గ్రామ సర్పంచ్ ఎనికపాటి కల్యాణి శ్రీనివాసరావు , పూనాటి సింగరు, గొల్లపూడి ఆంజనేయులు, వై .కృష్ణమోహన్ వివిధ హోదాలలో ఉన్న నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరగకట్టే పశువులకు వైద్యశిబిరం






రేపల్లె, మేజర్‌న్యూస్: తిరగకట్టే పశువులను, గర్భ కోశా సంబంధించిన వ్యాధుల వున్నా పశువులను వెంటనే వైద్యశాలకు తీసుకువచ్చి చికిత్స చేయడం వల్ల వ్యాధులు త్వరగా తగ్గుతాయని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బి. వేణు గోపాల్ సూచించారు. బుధవారం మండలంలోని వడ్డీ వారి పాలెం లో సత్య సాయి ట్రస్ట్ వారి సౌజన్యం తో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వడ్డేవారిపాలెం గ్రామం లో పశువులుకు ఉచిత గర్భకోశా సంబంధిత వ్యాధులు కు సంబందించిన చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ పరీక్షించిన పశువులు లో మినరల్ లోపం వున్నదని గుర్తించి వాటికి తగిన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సహాయ సంచాలకులు డాక్టర్. బి. నాంచారయ్య మాట్లాడుతూ ఈ శిబిరం లో 47 మంది పాడి రైతులకు గాను 134 పశువులు రావటం జరిగినది వీటిలో గైనిక్ కేసులు 35, డివర్మింగ్ 63,డి టికింగ్ 48 కేసులు పరీక్షించి వైద్య%శీ% అందించినట్లు తెలిపారు.సత్య సాయి ట్రస్ట్ వారు 50 కేజీ ల మినరల్ మిక్చర్, 10 లీటర్ ల కాల్షియం, 10 లీటర్ ల లివర్ టానిక్, ఎదకు రావటానికి మందులు  వీటితో పాటు 70 జామ మొక్కలు అందచేశారు.ఈ శిబిరానికి గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సుధాకర్ పశువులను పరీక్షించి వైద్య%శీ% అందచేసారు.ఈ కార్యక్రమం లో రేపల్లే మండలం పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, తుమ్మల పశు వైద్యాధికారి డాక్టర్ మీనాక్షి దేవి, కూచినపూడి డాక్టర్ హేమాప్రియ, గుత్తావారిపాలెం డాక్టర్ రోషన్ బేగ్, ఆళ్లమూడి డాక్టర్ మహేష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్ర లు, ఏ. ఎచ్ ఏ, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం అద్దంకిలో పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ నాలుగవ లైనులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉదయం 9 గంటల కు డి.యస్.నకారా విగ్రహానికి పూల మాలలు సమర్పించడంతో కార్యక్రమం ప్రారం భమైంది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు వ్యవహరి ంచగా సభాహ్వానం నిమ్మరాజు నాగేశ్వరరావు నిర్వహించారు. సభా సమన్వయ కర్తగా వార ణాసి రఘురామశర్మ కార్యక్రమాన్ని సమర్ధవం తంగా నడిపించారు. విశిష్ట అతిథులుగా బాపట్ల జిల్లా-2 అసోసియే ట్ ప్రెసిడెంట్ టి. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధి కారి పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, ఎస్.టి. వో అద్దంకి శ్రీ షేక్ అబ్దుల్ ఖాదర్, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు కె. దేవసహాయం, కె. ఝాన్సి పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం :**

ఉపాధ్యాయ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని ఎస్.టి.వో షేక్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి అధికారులు ఎల్లప్పుడూ సహకరిస్తారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మార్టూరు శాఖ అధ్యక్షులు కొరిటాల రామారావు, కోశాధికారి పొందూరు దేవకీనందన వెంకటేశ్వర్లు, ఇంకొల్లు శాఖ ప్రధాన కార్యదర్శి తగిరశ వీరాంజనేయులు, కోశాధికారి భవనం హరే రామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మక్కెన వెంకటేశ్వర్లు, జాగర్లమూడి శ్రీనివాసరావు, నర్రా గోపాలరావు, పొన్నపల్లి బ్రహ్మానందం, పల్నాటి జయరాణి, పెండ్యాల అంకయ్య, చేకూరి మోహనరావు, కె. పాపారావు తదితరులు పాల్గొన్నారు. సభానంతరం సీనియర్ సభ్యులైన దామా వెంకటసుబ్బయ్య, ఎర్రమోతు హనుమంతరావు, టంగుటూరి వరలక్ష్మమ్మ, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, రామిశెట్టి కోటేశ్వరరావు, సురభి కాంతమ్మ, అనపర్తి సుబ్బారాయుడు, కొత్తమాసు వెంకటేశ్వర్లు, వేములకొండ హనుమంతరావు, కొండముది హనుమయ్యలను ఘనంగా సన్మానించారు.



## పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ పిజి డిప్లమా కోర్సును ప్రారంభించిన వైస్ ఛాన్సలర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటి సారిగా పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ పంటకోత అనంతరం సాంకేతికత ఆహార భద్రత,నాణ్యత లో పీజీ డిప్లమా కోర్స్ ను బుధవారం ఏ ఎన్ జి ఆర్ ఏ యు వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి ప్రారంభం చేశారు.విసి శారదా జయలక్ష్మి మాట్లాడుతూ ఈ కోర్సు యొక్క ప్రాధాన్యతను ఆహార భద్రత, నాణ్యతల యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కోర్సు పలు ఉద్యోగ అవకాశాలుకల్పించడంతోపాటు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని తెలియజే శారు. డిన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఏవి రమణ, మాట్లాడుతూ ఈ కోర్సు ఎంపిక వల్ల కలిగే ఉపయోగాల గురించి తెలియజే శారు. డాక్టర్ ఏమని భీమ్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాట్లాడుతూ ఈ పీజీ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశాన్ని ఆహార భద్రత, నాణ్యతల ప్రాధాన్యతను వివరించారు అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్, కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ ఎమ్మెస్ బేగ్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ డాక్టర్ ఎల్ ఏడుకొండలు డాక్టర్ బి రవిబాబు డాక్టర్ బి శ్రీనివాసుల రెడ్డి డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్ డాక్టర్ కే లావణ్య డాక్టర్ కె కృపావతి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శక్తియాప్‌పై అవగాహన




సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు బుధవారం జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల సందర్భంగా శక్తి బృందాల సభ్యులు విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, దాని ఉపయోగాలు, పోక్సో చట్టాల ప్రాముఖ్యత, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాల వలన తలెత్తే ఆరోగ్య సమస్యలు, సైబర్ నేరాలు మరియు సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలు వంటి పలు కీలక అంశాలపై విద్యార్థులకు వివరించారు.ప్రజలు అత్యవసర సమయాలలో వెంటనే డయల్ 112కు, చైల్డ్ లైన్ 1098, గృహ హింస హెల్ప్ లైన్ 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాలకు గురైతే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 సమీపంలోని సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణమే సంప్రదించి, పోలీసు శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై నమ్మకం పెరుగుతుందని, ఎలాంటి ఆపద ఎదురైనప్పటికీ భయపడకుండా పోలీసు శాఖను ఆశ్రయించాలని శక్తి బృందాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, శక్తి బృందాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.